## ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన వ్యవసాయ అధికారి



4లో




# ప్రజాజ్యోతి

## భద్రాద్రి కొత్తగూడెం

శనివారం | 1 | జూన్ | 2024 | పేజీలు : 4


## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి...

# అందరూ కృషి చేయాలి

### అదనపు కలెక్టర్ డి. వేణు గోపాల్





**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మే 31, ప్రజాజ్యోతి:**

ప్రభుత్వ పాఠశాలలలో అధిక సంఖ్యలో విద్యార్థులు ప్రవేశాలను పొందేలా బడిబాటి కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్ జిల్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐ.డి. ఓ.సి, కార్యాలయం లో లైన్ డిపార్ట్మెంట్స్ అధికారులతో కూడిన సమన్వయ సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జూన్ 3వ తేదీ నుంచి 19వ తేదీ వరకు బడిబాట కార్యక్రమాలు జిల్లాలోని అన్ని ఆవాస ప్రాంతాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందజేసే పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఏకరూప దుస్తులు, డిజిటల్ విద్య , ఉపకార వేతనాలు, ఇతర ప్రోత్సాహకాల గురించి అందరికీ తెలియజేసి, వారందరినీ ప్రభుత్వ బడుల్లో చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. 6 నుండి 14 సం. వయసు కలిగిన బడిఈడు పిల్లలందరిని గుర్తించి, సమీపంలోని బడికి వెళ్లేలాగా ప్రోత్సహించాలన్నారు. మధ్యలో బడి మానివేసిన పిల్లలను గుర్తించి, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ సభ్యులతో, మహిళా సమాఖ్యల ద్వారా, వారి తల్లిదండ్రులతో మాట్లాడి, అర్హత కలిగిన తరగతుల్లో తిరిగి చేర్పించేలా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో లభించే నాణ్యమైన విద్య గురించి అందరికీ అవగాహన కల్పించాలన్నారు. బడిబాట కార్యక్రమంలో మహిళా స్వయం సహాయక సంఘాలు, అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులను భాగస్వామ్యం చేయాలని అన్నారు. అదేవిధంగా ఈ సమావేశంలో పర్యావరణ పరిరక్షణ పై అవగాహనలో భాగంగా, పాఠశాలల్లోని

మిగతా 2 లో..



## బంగారు పతకాలు సాధించిన మహిళా కానిస్టేబుల్ రత్నకుమారిని అభినందించిన ఎస్పీ రోహిత్ రాజ్

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మే 31 ప్రజాజ్యోతి:**

కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో మహిళా కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న రత్నకుమారి ఇటీవల హైదరాబాద్ నందు నిర్వహించిన "పాన్ ఇండియా ఓపెన్ మీట్" లో 100 మీటర్స్, 400 మీటర్స్ హర్డిల్స్ జంప్ విభాగాలలో బంగారు పతకాలను సాధించార్. ఈ సందర్భంగా ఈరోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ మహిళా కానిస్టేబుల్ అధికారి అయిన రత్నకుమారిని తమ కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. క్రీడలలో తనకున్న మక్కువతో రాష్ట్రస్థాయి మరియు జాతీయస్థాయి పోటీలలో పతకాలను సాధిస్తున్న రత్నకుమారి భవిష్యత్తులో కూడా మరెన్నో విజయాలను సాధించాలని ఎస్పీ ఆకాంక్షించారు. ఇట్టి క్రీడా పోటీలలో మరింతగా విజయాలు సాధించడానికి తమ వంతు ప్రోత్సాహం అందిస్తామని ఈ సందర్భంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్, 3టౌన్ సీఐ శివ ప్రసాద్ మరియు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి అందరూ కృషి చేయాలి



(మొదటి పేజీ తరువాయి)

ఎకో క్లబ్స్ ఆధ్వర్యంలో, సమ్మర్ క్యాంప్స్ నిర్వహించాలని, సంబంధిత షెడ్యూల్ ని కూడా అందరికీ తెలియజేసి, సక్రమంగా అమలయ్యేలా చూడాలని అధికారులను సూచించారు. ఈ సమన్వయ సమావేశంలో జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు పి. పి.టి లతో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా అధికారులకు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి ఎం. వెంకటేశ్వర చారి, అడిషనల్ డిఆర్డిఓ రవి, డి.డి ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ , జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు , జిల్లా ఎస్సీ డెవలప్మెంట్ అధికారి అనసూర్య , జిల్లా బిసి డెవలప్మెంట్ అధికారి ఇందిర, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి సంజీవరావు, మున్సిపల్ కమిషనర్లు, జిల్లా సంక్షేమ శాఖ అధికారులు, జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు, జిల్లా సైన్స్ అధికారి, మండల విద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తాత మధు జన్మదినం








**జూలూరుపాడు, మే 31, ప్రజాజ్యోతి**

జూలురూపాడు మండలం మాచినేని పేట తండా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ పుట్టినరోజు వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లకావత్ గిరిబాబు హాజరై కేక్ కట్ చేసి చేసి తాతా మధుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక సాధారణమైన కుటుంబంలో జన్మించి ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత స్థానానికి ఎదిగి ఎంతోమంది నిరుపేద విద్యార్థులకు చేయూతనిస్తూ అనతి కాలంలోనే ఎమ్మెల్సీగా, జిల్లా పార్టీ అధ్యక్షుడిగా ప్రజలకు ఆత్మీయుడిగా చేరువయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి భూక్యా కళావతి, బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు చావా వెంకటరామారావు, సేవా, మాజీ సర్పంచులు, రాములు, బొజ్జ, సేవ్య, ప్రతాప్, తిరుపతి, శేషగిరిరావు, రమేష్, రామకృష్ణ, చిన్న, ప్రకాష్, వెంకటేశ్వర్లు, మరియు తదితరులు నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# విశేష పోషకం 'పాలు'





- 'ఈ రోజే కాదు, ప్రతిరోజూ పాలను సేవించండి'
- ప్రపంచ పాల దినోత్సవ నినాదం
- నేడు ప్రపంచ పాల దినోత్సవం

(ప్రజాజ్యోతి డెస్క్)

**ఈరోజే కాదు, ప్రతిరోజూ పాలను సేవించండి ఆరోగ్యంగా ఉండండి అని జూన్ ఒకటో తేదీ ప్రపంచపాల దినోత్సవ సందర్భంగా ఈ ఏడాది నినాదంగా ఇచ్చారు. అయితే పాలను గురించి ప్రత్యేకంగా ఎటువంటి నినాదమూ లేదు. అయితే నిత్యజీవనంలో ఆహారంగా వినియోగించే ద్రవాలలో పాలకు విశేషమైన స్థానముంది. అసలు పాలు, పాల ఉత్పత్తులు లేకుండా ఏ కుటుంబమూ ఉండదు. అలాగే కాఫీ హోటళ్ళు, టీ క్యాంటీన్లు వంటివి పాలు లేకుండా వ్యాపారాలు చేయలేవు. మరోవైపు పాలు, పాల ఉత్పత్తులతో నిత్యం అనేక ఆహార పదార్థాలు తయారవుతూ ఉంటాయి. దీంతో పాలకు ఎంత ప్రత్యేకత ఉందో తెలుస్తుంది. ఈ ఏడాది ప్రభుత్వం, ప్రభుత్వేతర స్వచ్ఛంధ సంస్థలు కూడా పాలను ఎక్కువగా తాగాలని సూచిస్తున్నాయి.**

ఇండియన్ వెటర్నరీ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ , సంబంధిత ఇతర సంస్థలు పరిశుభ్రమైన నాణ్యమైన పాల ఉత్పత్తి, వినియోగం అనే అంశం పై దృష్టిపెట్టింది. పాలను కాచి తాగడం తోపాటు, పాలకు కొద్ది పాటి పెరుగు ( తోడు ) వేయడం ద్వా రా వచ్చే పెరుగు, పెరుగు చిలకగా వచ్చే వెన్న, వెన్నను వేడి చేయగా వచ్చేనెయ్యి, నెయ్యి, వెన్న లతో చేసి ఆహార పదార్థాలు, పాలు, పంచదార లతో చేసే కోవా, ఆవులు గాని, గేదెలు గాని ఈనిన తరువాత తీసే పాలు, పంచదార లెదా బెల్లంతో చేసిన జున్ను పెరుగుమీద ఉండే మీగడ, పాలతో తయారయ్యే రకరకాల స్వీట్లు , పెరుగు వంచ దార చిల గొట్టిన లస్సీ, మీగడతో సహా చిల గొట్టిన మజ్జిగ ఎంత రుచిగా ఉంటా యో చెప్పక్కర్లేదు, పాలలో అంత మధురం ఉంటుందని చెబుతారు. శ్రీకృష్ణుడు చిన్నపుడు చిలిపి పనులు చేసేవాడు, పాలు, మీగడ అంటే ఆయనకు అంత ఇష్టం, ఆరోజులలో ఆయన తన పరివారం తో బయలు దేరి ఏ ఇంట్లో ఉట్ల మీద పాలకుండలు కనిపించినా కూడా కాజేసేవాడు, పిల్లలను ఒకరిపై ఒకరి ని నిలుచోబెట్టి వారి మీదుగా తాను పైకి ఎగబాకి ఉట్లను పగుల గొట్టి తాగేసేవాడు, పిల్లలకు పంచేవాడు, అందుకే ఆయనను వెన్నదొంగ అన్నారు. ఆరోజులలో పాలను అమ్మడానికి పోయేవారిని కూడా అడ్డగించి కుండలలోని పాలను తాగేసేవాడు, ప్రపంచపాల దినోత్సవం 2001 నుంచి అమలు లోకి వచ్చింది. ఆమెరికా సంయుక్త రాష్ట్రాలలోని ది ఫుడ్ అండ్ అగ్రి కల్చర్ ఆర్గనైజేషన్ 2001 జూన్ 1న ఈ దేను నిర్వహించాలని నిర్ణయిం చింది. పాల ఉత్పత్తి రంగాన్ని బలోపేతం చేయ డం, అర్థికంగా స్థి రనడడం, పాల లోని పోషకాల విలువను తెలియచేసి పాల వినియోగాన్ని పెంచడం వంటి లక్ష్యాలుగా పెట్టుకుని ఈ దేను రూపొందించారు. పాలలో న్యూట్రి యన్లు బాగా ఉంటాయి, కాల్షియం, ప్రొటీన్, విటమిన్ బి2, పొటాషియం, అయోడిన్ వంటివి ఉంటాయి.

**మనిషికి మొదటి ఆహారం పాలు..**

బిడ్డ పుట్టగానే తల్లి పాలు తాగుతాడు, ఆరునెలల పాటు తల్లులు తమ బిడ్డలకు కంపల్సరీగా పాలను ఇవ్వాలి. ఆగస్టులో వచ్చే తల్లిపాల దినోత్సవం నాడు తల్లిపాల విశిష్టత గురించి చెబుతారు. రోజుల బిడ్డ దగ్గర్నుంచి వయో వృద్ధుల వరకు పాలను తాగ వచ్చు. పాలు తాగిన వ్యక్తులు మంచి యాక్టివ్ గా ఉంటారు. మెదడు బాగా పనిచేస్తుంది. చురుకుగా పనిచేస్తారు మానసికంగా బాగా ఉంటారు. నీరసించి పోకుండా ఉండేందుకు సహకరిస్తుంది. ఉసవాసం ఉన్న వారు పాలు, పండ్లు తీసుకుంటారు.

**కల్తీపాలు కొంపముంచుతున్నాయి.**

పాలు అమ్మేవారిలో చాలా మంది గేదెల పాలుకు ప్యాకెట్ల పాలను మిక్స్ చేసి మరల నీరు కలుపుతారు, కొంత మంది పొడర్లు కలుపుతారు. బిందెలలో పాలు అమ్మే కొంతమంది నీళ్ళను, రకరకాల మిక్స్లు చేస్తుంటారు.

## చిన్నారులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు



**జూలూరుపాడు, మే 31, ప్రజాజ్యోతి**

జూలూరుపాడు మండల పరిధిలోని కాకర్ల గ్రామంలో ఎస్సీ కాలనీలో మిరియాల నాగరాజు – జ్యోతి కుమార్తె మేఘన ,సంజయ్ పంచకట్టు, ఓణీలంకరణ ,వేడుకలకు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు .ఈ కార్యక్రమంలో ఉద్యమకారుడు వేల్పుల నరసింహారావు, పోతురాజు నాగరాజు ,మిరియాల కిరణ్ కుమార్, గోలి సిలువరాజు, మందా సురేష్, పోతురాజు రాములు, మోహన్ రావు, అభిలాష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గోపికృష్ణ గౌడ్ జన్మదిన వేడుకలు



**ఇల్లందు, మే 31, ప్రజాజ్యోతి:**

బిజెపి ఇల్లందు నియోజకవర్గ కన్వీనర్ బాలగాని గోపి కృష్ణ గౌడ్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక పాత బస్టాండ్ వద్ద జన్మదిన కేక్ ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. బిజెపి శ్రేణులు, స్నేహితుల మధ్య అంగరంగ వైభవంగా వేడుకలు నిర్వహించారు.

# రైతాంగ సమస్యలను పరిష్కరించాలి

**కొత్తగూడెం, మే 31, ప్రజాజ్యోతి**




రెండు లక్షల రుణమాఫీని తక్షణమే అమలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని ఏ కె ఎమ్ ఎస్ రాష్ట్ర కార్యదర్శి గౌని ఐలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఐకేఎంఎస్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శుక్రవారం ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి సమస్యలతో కూడిన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు లక్షల రుణాలను వెంటనే మాఫీ చేయాలని, నకిలీ విత్తనాలు పురుగుమందుల కంపెనీలపై చర్యలు తీసుకోవాలని, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, ప్రభుత్వ బ్యాంకుల ద్వారా వ్యవసాయ రుణాలు ఇవ్వాలని కోరారు. రెండు లక్షల రుణాలను డిసెంబర్ 9నాటిక రద్దు చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం దానిని అమలు చేయక పోగా ఆగస్టు 9వ తేదీన రుణమాఫీ చేస్తామంటూ కాలయాపన చేయడం తెలంగాణ రైతులను మోసగించడమేనని అన్నారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమైనందున రైతుల రెండు లక్షల రుణాలను మాఫీ చేసి కొత్త రుణాలను ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. నకిలీ విత్తనాలు పురుగుమందుల కంపెనీలు రైతులను నిండా ముంచుతున్నాయని ప్రభుత్వం అధికార యంత్రాంగం నకిలీ కంపెనీల ఎడల నిమ్మక్క నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తున్నదని నకిలీ పురుగుమందులు కంపెనీలపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇటీవల కురిసిన వర్షాలకు పంటలు మొక్కజొన్న వరి తదితర ధాన్యం తడిసిపోయిందని ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని , రైతులకు ఎరువులు విత్తనాలు వ్యవసాయ పరికరాలను 75% సబ్సిడీపై ప్రభుత్వమే అందించాలని అన్నారు. దొడ్డు వడ్లకు 500 రూపాయల బోనస్ ఇవ్వాలని, అన్ని పంటలకు ముందుగానే మద్దతు ధరలు ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం నాయకులు ఏదల్లపల్లి సత్యం , అనురాధ , జె.సీతారామయ్య, మెస్సు గోపాల్, ఎల్.విశ్వనాథం, భాను చందర్, మంజుల పాల్గొన్నారు

# పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులను సత్కరించిన జిల్లా ఎస్పీ

**కొత్తగూడెం క్రైమ్, మే 31, ప్రజాజ్యోతి:**

పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన ఎస్ఐ రామకృష్ణ, ఏఎస్సై సదయ్య, హెడ్ కానిస్టేబుల్ రామన్న ను శుక్రవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ తన కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. స్పెషల్ బ్రాంచ్ నందు ఎస్ఐ గా విధులు నిర్వర్తిస్తున్న రామకృష్ణ, డీసిఆర్బీ నందు ఏఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న సద్దయ్య, కొత్తగూడెం డిఎస్పీ కార్యాలయం నందు రైటర్ గా పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుల్ రామన్నను ఈ రోజుతో తమ సర్వీస్ ను ముగించుకొని పదవీ విరమణ



పొందారు. గత 40 సంవత్సరాలుగా క్రమశిక్షణతో పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలు అందించిన ఈ ముగ్గురు అధికారులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. పదవీ విరమణ అనంతరం ప్రభుత్వం నుంచి వారికి చెందాల్సిన అన్ని రకాల ప్రతిఫలాలను త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులకు సూచించారు. అనంతరం పదవీ విరమణ పొందిన పోలీసు అధికారుల కుటుంబాల ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడపాలని తెలిపారు. భవిష్యత్తులో ఏ విధమైన సహాయం కావాలన్నా వెంటనే తమను సంప్రదించాలని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు శ్రీనివాసరావు, సభ్యులు శ్రీనివాసరావు, జానీ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సెకండ్ షిఫ్ట్ సమయంలో క్యాంటీన్ సేవలు అందించాలి

## టీబీజీకేఎస్ నాయకులు

**మణుగూరు, మే 31, ప్రజాజ్యోతి:**

సింగరేణి ఏరియా కొండాపురం భూగర్భ గని నందు సెకండ్ షిఫ్ట్ సమయంలో కార్మిక వర్గానికీ క్యాంటిన్ సేవలు అందించాలని కోరుతూ ఏరియా టి బి జి కె యస్ ఇన్ చార్జి నాయకులు నాగెల్లి, యూనియన్ నాయకులు శుక్రవారం నాడు ఏరియా ఇన్ చార్జి జనరల్ మేనేజర్ లక్ష్మి పతి గౌడ్ కి వినతి పత్రాన్ని అందజేశారు. నిర్దేశించిన ఉత్పత్తి ఉత్పాదకత లక్ష్యాలను సమిష్టి కృషి ద్వారా సాధిస్తున్న మణుగూరు ఏరియా కార్మిక వర్గానికీ అవసరమైన సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రతి కార్మిక వారి కుటుంబ సభ్యుల మనసులో చెరగని ముద్ర వేసుకుంటున్న ఏరియా యాజమాన్య సేవలు ఎప్పటికీ మరువలేనివి ఖర్చుకు వెనుకడుగు వేయకుండా కార్మిక సంక్షేమానికి పెద్ద పీట వేస్తు నిరంతర సేవలు అందిస్తున్న ఏరియా యాజమాన్యం కు ముందుగా మణుగూరు ఏరియా టి బి జి కె యస్ తరుపున వారంత హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు... గడచిన ఐదు సంవత్సరాల పై బడి కొండాపురం గని కి మొదటి షిఫ్ట్ నందు మాత్రమె ఫ్లీడరు క్యాంటీన్ ద్వారా అల్పాహార సేవలు అందుతున్నాయని యాజమాన్యం అందించిన క్యాంటీన్ సౌకర్యంను ఉపయోగించుకొని కంపెనీ సమయ వేళను పాటిస్తూ నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి ప్రతి కార్మికుడు కష్ట పడి పని చేస్తున్నారని తెలిపారు.. కార్మిక శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని యాజమాన్యం మొదటి షిఫ్ట్ నందు క్యాంటీన్ సౌకర్యం అందిస్తుందో అదే తరహాలో సెకండ్ షిఫ్ట్ నందు ఫ్లీడరు క్యాంటీన్ ద్వారా బుంది, టీ సౌకర్యాన్ని కార్మిక వర్గానికి అందించాలని వారు కోరారు.. ఇప్పటికే సింగరేణి వ్యాప్తంగా ఉన్న అన్ని ఏరియాలలో ఉన్న



అండర్ గ్రౌండ్ మైన్ లలో సెకండ్ షిఫ్ట్ నందు క్యాంటీన్ సేవలు అందుతున్నాయని మణుగూరు ఏరియా కొండాపురం గని నందు కూడా సెకండ్ షిఫ్ట్ సమయంలో క్యాంటీన్ సౌకర్యం సేవలు అందించాలని వారు కోరారులి క్యాంటీన్ సేవలు అందించడం కొరకు గతంలో ఇద్దరు సింగరేణి కార్మికులనే నియమించిన యాజమాన్యం ఇప్పుడు ఒక్కరిని సింగరేణి కార్మికుడిని మరొకరిని ప్రైవేట్ కార్మికుడి ని నియమించి సేవలు అందిస్తున్నారని క్యాంటీన్ నందు పనులు చేయడానికి సింగరేణి కార్మికుల ఆసక్తిగా ఉన్న వారిని పక్కన బెట్టి ప్రైవేట్ వారితో పనులు చేపించి విషయంలో యాజమాన్యం తీసుకున్న నిర్ణయం పట్ల మరో మారు పరిశీలన చేయాలని ఈ సందర్భంగా వారు తెలియ చేశారు.. ఈ కార్యక్రమంలో పర్సనల్ అధికారి రమేష్ నాయకులు నాగెల్లి,,బంగారి పవన్ కుమార్, మునిగెల నాగేశ్వర రావు, ఏర్రపు. వినయ్ కుమార్, దాసుమల్ల ప్రవీణ్ కుమార్,ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మరమ్మతులు, మౌలిక సదుపాయాలు కల్పించాలి

**ప్రభుత్వ పాఠశాలల్లో మరమ్మతులు, మౌలిక సదుపాయాలు కల్పించాలి**

**ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా అభివృద్ధి పరచాలి**

**ఏఐవైఎఫ్ డిమాండ్**

**జూలురూపాడు, మే 31, ప్రజాజ్యోతి**

2024-25 విద్యా సంవత్సరానికి ముందే జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మరమ్మతులు, మౌలిక సదుపాయాలు కల్పించాలని ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి షేక్ చాంద్ పాషా డిమాండ్ చేశారు . జూలూరుపాడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏవైఎఫ్ఐ మండల కార్యదర్శి షేక్ చాంద్ పాషా మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా విధానం కోసం అధిక నిధులు కేటాయించి ప్రభుత్వ విద్యను పటిష్టం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.



రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో మరమ్మత్తులు, మౌలిక సదుపాయాల కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. జూన్ 11 వరకు వేసవి సెలవులు ఉన్నందున , వేసవి సెలవులు పూర్తయ్యే లోపుగా ప్రభుత్వ పాఠశాలల్లో మరమ్మత్తులను పూర్తి చేస్తే 2024 విద్య సంవత్సర విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పూర్తి స్థాయిలో వసతులు కల్పించడం ద్వారా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల వైపు ఆకర్షితులు చేయవచ్చన్నారు. రాష్ట్రంలో 26,092 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా ,గత ప్రభుత్వం వాటి అభివృద్ధి కోసం మొదటి విడతలో 9153 ,రూ. 3,497.62 కోట్లను, రెండో విడతలో స్కూళ్లకు 9.123 పాఠశాలలకు రూ. 2516.45 కోట్లను, మూడో విడతలో 7819 పాఠశాలలకు రూ. 1275.48 కోట్లను కేటాయింపు చేశారన్నారు. అందులో మొదటి విడతలో భాగంగా 9153 పాఠశాలలకు రూ. 3497.62 కోట్లను కేటాయించారన్నారు. పనులను ప్రారంభించిన వాటిలో సుమారు 1200 స్కూల్స్ లో పనులు పూర్తికాగా వాటిని గత ఏడాది ప్రారంభించారని, ప్రభుత్వ పాఠశాలల్లోని సమస్యలను గుర్తించి, అంశాల వారీగా ఎంపిక చేసి ఆయా పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఆ పనులన్నింటినీ అమ్మ ఆదర్శ కమిటీల ద్వారానే జరిగేలా చూడాలని అన్నారు. జిల్లాలోని సర్కారు బడులు అనేక సమస్యలతో సతమతమవుతున్నాయి అని ,ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులు మౌలిక వసతులు లేక ఇబ్బందులకు గురవుతున్నారని. చాలా పాఠశాలల్లో మరుగుదొడ్లు, ప్రహరీలు, విద్యుత్ సౌకర్యం, తాగునీరు, ఇతర మౌలిక వసతులు లేక అవస్థలు పడుతున్నారని. రెండేళ్ల కిందట మన ఊరు-మనబడి ద్వారా మౌలిక వసతుల కోసం పనులు చేపట్టినా దాదాపు అన్ని పాఠశాలల్లో పనులు పూర్తయ్యాయి. మిగతావి వివిధ దశల్లో అసంపూర్తిగా ఉన్నాయని. అయితే ప్రస్తుతం అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

# పొగ ఆరోగ్యానికి హానికరం

## ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం




**జూలూరుపాడు, మే 31, ప్రజాజ్యోతి**

ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శుక్రవారం జూలూరుపాడు మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల మెడికల్ ఆఫీసర్ బి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ 1987లో ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవం ఏర్పాటు చేసి పొగాకు వలన సంభవించే వ్యాధులపై వివరించడం జరిగిందని చెప్పారు. పొగాకు తీసుకోవడం వలన వాటిలో ఉండే రసాయనాలు వలన మెదడు గుండె ఊపిరితిత్తులు రక్తప్రసరణ తగ్గుతుందని అన్నారు. దీంతోపాటు నరాల బలహీనత కలగ చేస్తుందని వివరించారు. ఈ కార్య క్రమం లో డాక్టర్ వినోద్, డాక్టర్ తేజస్విని, హెల్త్ సూపర్వైజర్ రత్న కుమార్ , రాధిక మరియు సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన లకావత్ గిరిబాబు



**జూలూరుపాడు, మే 31, ప్రజాజ్యోతి.**

జూలురూపాడు మండలంలోని కాకర్ల గ్రామానికి చెందిన మిరియాల నాగరాజు జ్యోతి దంపతులకు కుమార్తె, కుమారుడు మేఘన ,సంజయ్, ఓణీలంకరణ, పంచెకట్టు వేడుకలో చిన్నారులను శుక్రవారం ఆశీర్వదించిన ఎమ్మెల్సీ ఎన్నికల వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ లకావత్ గిరిబాబు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు చావా వెంకట రామారావు తదితరులు పాల్గొన్నారు .

# రైతాంగ సమస్యలను పరిష్కరించాలి

**కొత్తగూడెం, మే 31, ప్రజాజ్యోతి.**

రెండు లక్షల రుణమాఫీని తక్షణమే అమలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని ఏ కె ఎమ్ ఎస్ రాష్ట్ర కార్యదర్శి గౌని ఐలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఐకేఎంఎస్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శుక్రవారం ఆర్డిఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి సమస్యలతో కూడిన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు లక్షల రుణాలను వెంటనే మాఫీ చేయాలని, నకిలీ విత్తనాలు పురుగుమందుల కంపెనీలపై చర్యలు తీసుకోవాలని, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని,ప్రభుత్వ బ్యాంకుల ద్వారా వ్యవసాయ రుణాలు ఇవ్వాలని కోరారు. రెండు లక్షల రుణాలను డిసెంబర్ 9నాటిక రద్దు చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం దానిని అమలు చేయకపోగా ఆగస్టు 9వ తేదీన రుణమాఫీ చేస్తామంటూ కాలయాపన చేయడం తెలంగాణ రైతులను మోసగించడమేనని అన్నారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమైనందున రైతుల రెండు లక్షల రుణాలను మాఫీ చేసి కొత్త రుణాలను ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. నకిలీ విత్తనాలు పురుగుమందుల కంపెనీలు రైతుల ను నిండా ముంచుతున్నాయని ప్రభుత్వం అధికార యంత్రాంగం నకిలీ కంపెనీల ఎడల నిమ్మక్క నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తున్నదని నకిలీ పురుగుమందులు కంపెనీలపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇటీవల కురిసిన వర్షాలకు పంటలు మొక్కజొన్న వరి తదితర ధాన్యం తడిసిపోయిందని ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని , రైతులకు ఎరువులు విత్తనాలు వ్యవసాయ పరికరాలను 75 శాతం సబ్సిడీపై ప్రభుత్వమే అందించాలని అన్నారు. దొడ్డు వడ్లకు 500 రూపాయల బోనస్ ఇవ్వాలని, అన్ని పంటలకు ముందుగానే మద్దతు ధరలు ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం నాయకులు ఏదల్లపల్లి సత్యం , అనురాధ , జే. సీతారామయ్య, మెస్సు గోపాల్, ఎల్. విశ్వనాథం, భానుచందర్, మంజుల తదితరులు పాల్గొన్నారు.

# వెలగని వీధి దీపాలు..

అంధకారంలో కాలనీ
నిర్లక్ష్యంగా నిర్వహణ బాధ్యతలు



**జూలూరుపాడు, మే 31, ప్రజాజ్యోతి.**

పల్లె ప్రాంతాల్లో విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గించేందుకు ఏర్పాటు చేసిన ఎల్ఇడి వీధి దీపాల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. చీకట్లలో ప్రజలు ఇక్కట్లు పరిస్థితి ఏర్పడుతుంది. వీధి లైట్ల నిర్వహణ సక్రమంగా లేక జూలూరుపాడు పరిధిలోని అంబేద్కర్ కాలనీ లో. గత రెండు నెలల నుంచి వీధి దీపాలు వెలగక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చీకట్లో సరిగా కనపడక ప్రమాదాల బారిన పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నివాసముంటున్న ప్రాంతాల్లో విష పురుగులు ఎప్పుడు ఏ ప్రమాదం జరిగిందో బిక్కుబిక్కుమంటూ చీకటిలో జీవనం సాగిస్తున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .ఇలా రాత్రి పూట పనిచేయకపోగా ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుంది. ఫిర్యాదులు చేసినా సచివాలయం సిబ్బంది పట్టించుకోవడంలేదని. వారు వాపోతున్నారు ఇంకనైనా సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలని జూలూరుపాడు అంబేద్కర్ కాలనీ వాసులు కోరుతున్నారు.

## ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పరిశీలన



**ఇల్లందు, మే 31, ప్రజాజ్యోతి:**

తెలంగాణా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం సింగరేణి హైస్కూల్ గ్రౌండ్ లో ఏర్పాట్లను ఏరియా జీయం జాన్ ఆనంద్ పరిశీలించారు. ఈ సందర్భంగా జీయం మాట్లాడుతూ వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు, స్టాల్స్, తెలంగాణా రుచులతో కూడిన స్టాల్స్, సింగరేణి పుట్టినిల్లు చరిత్ర ఫోటో ప్రదర్శన స్టాల్ నిర్వహిస్తున్నామని వాటికీ తగినవిధంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అలాగే వేదిక ఏర్పాట్లు పార్కింగ్ సౌకర్యం, సాంస్కృతిక కార్యక్రమాలు, త్రాగునీరు, షామీయానాలు, ఎండ వేడిమిని ఎదుర్కొనేందుకు అంబులెన్స్, ప్రథమ చికిత్స కోసం డాక్టర్లు, సిబ్బంది ఇతర ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిజియం (పర్సనల్) జివి మోహన్ రావు, డిజియం (సివిల్) రవి కుమార్, పర్సనల్ అధికారి సాయి స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు భూములు పంచిన చరిత్ర కమ్యూనిస్టులది

**పార్టీలకు మద్దతు ఇచ్చిన మేము ఎప్పుడు ప్రజల పక్షానే ఉంటాం**

**విలేకరుల సమావేశంలో సిపిఐ నేత బొల్లోజు అయోధ్య చారి**




**మణుగూరు రూరల్, మే 31, ప్రజాజ్యోతి:**

దేశానికి స్వాతంత్రం వచ్చిన తెలంగాణ రాష్ట్రంలో నిజాం నవాబు దొరల గడిలో తెలంగాణ రాష్ట్రం బందీగా మారినప్పుడు ఆనాడు నిజాం నవాబుకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు తెలంగాణ సాయుధ పోరాటాన్ని నడిపి పేద ప్రజలకు అండగా నిలబడి వందలాది ఎకరాలు పేదలకు పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీది సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణకు అన్యాయం జరిగిందని నీళ్ళు, నిధులు ,నియామకాల విషయంలో ఇచ్చిన మాట అమలు జరగలేదని , అనేక ఉద్యమాలు తెలంగాణ రాష్ట్రం కోసం జరిగాయని 2009 మలిదశ ఉద్యమం లో విద్యార్థులు, మేధావులు , అన్ని వర్గాల ప్రజలు ఉద్యమాలు చేపట్టారని కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జాతీయ పార్టీ అయినప్పటి కి, తెలంగాణకు జరుగుతున్న అన్యాయా న్ని గుర్తించి, ప్రత్యేక రాష్ట్రం చేయాలని తీర్మానం చేసి , ప్రత్యక్ష పోరాటాలను , ఉద్యమాలను నిర్మించి ంది. తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా ఆంధ్రా వాడైన ఆనాడు కామ్రేడ్ కే. నారాయణ తెలంగాణకు అన్యాయం జరుగుతుందని దీనికోసం ప్రత్యక్ష ఉద్యమాలు చేయాలని రాష్ట్ర పార్టీ పిలుపుతో సిపిఐ నాయకులు ప్రజా సంఘాలు బాధ్యులు పెద్ద ఎత్తున అగ్ర భాగాన నిలిచి పోరాటంలో భాగ స్వామ్యం అయ్యారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అప్పటి ఎమ్మెల్యేగా కూనం నేని సాంబశివరావు ,ఉమ్మడి ఖమ్మం జిల్లా వైస్ చైర్మన్ బొల్లోజు అయోధ్య చారి మణుగూరు నుండి ఖమ్మం జిల్లా వరకు సుమారు 500 కిలోమీటర్లు పాదయాత్ర చేయాలని రాష్ట్ర పార్టీ నిర్ణయం తీసుకొని పెద్ద ఎత్తున పాదయాత్ర ఆందోళన కార్యక్రమాలు నిర్వహించింది. వీరితోపాటు, పార్టీ ప్రజా సంఘాలు ప్రత్యక్షంగా ఆందోళన కొనసాగించాయి. జూన్ 2 బి2014లో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించింది.. తెలంగాణ ఉద్యమంలో పాల్గొని అమరులైనటు వంటి కుటుంబాలను గాని ఉద్యమకారులను గాని, ప్రభుత్వాలు పూర్తిగా విస్మరించాయి. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారు. కానీ ప్రజలు ఏదైతే ఆశించారో ఆ ఫలాలు అందించ కుండా కేసీఆర్ నియంతృత్వ ధోరణి అవలంబించి ప్రజలకు వ్యతిరేకంగా పనిచేశారు దీన్ని గ్రహించిన ప్రజలు దొరల పాలన అంతమందించి, ప్రజా పాలన కావాలని కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు. ప్రజా సమస్యలపై ప్రజా పోరాటాల నిర్మిస్తూ ప్రజల పక్షాన వారి హక్కుల కోసం నిరంతరం పోరాటం సాగిస్తామని, ప్రజలను వంశించి మోసానికి పాల్పడితే ఏ పార్టీ అయినా వదిలేది లేదని ,గెలిచినా ఓడిన ప్రజల పక్షాన, పేద ప్రజల కోసం పనిచేస్తామని సిపిఐ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు బి అయోధ్య అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని విద్యా వైద్యం ఉపాధి అవకాశాలు మెరుగు పరచాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు స రెడ్డి పుల్లారెడ్డి మున్నా లక్ష్మీకుమారి, మణుగూరు మండల కార్యదర్శి జంగం మోహన్ రావు ,పట్టణ కార్యదర్శి దుర్గల సుధాకర్,, జిల్లా సమితి సభ్యులు ఆర్ లక్ష్మీనారాయణ, ఎస్కే సర్వర్, సోందే కుటుంబరావు ,మాజీ ఎంపీపీ ఎడారి రమేష్, ఆదర్ల రాములు రాయల బిక్షం, జి వెంకటేశ్వర్లు, కొత్తపల్లి సీతారాములు, ఎంపీటీసీ పాయ లక్ష్మయ్య కనితి సత్యనారాయణ, వజ్జా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన వ్యవసాయ అధికారి

**టేకులపల్లి, మే 31, ప్రజాజ్యోతి:**

మండలంలోని ఎరువులు, పురుగుల మందుల దుకాణాలను శుక్రవారం ఎడిఏ పి. వాసవి రాణి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దుకాణాలలో విత్తనాలు, ఎరువులు, రైతులకు విక్రయిస్తున్నప్పుడు ఒరిజినల్ రసీదును ఇవ్వాలన్నారు. ప్రభుత్వంచే అనుమతులను పొందిన విత్తనాలను మాత్రమే విక్రయించబడాలని సూచించారు. విత్తనాలు ఒకే రకం కాకుండా, అన్ని రకాల విత్తనాలు రైతులకు ఇవ్వాలని, విత్తనాలు దొరకవని రైతులను మభ్య పెట్టొద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి ఎ ఓ అన్నపూర్ణ, ఏఈవో రమేష్, రెహానా తదితరులు పాల్గొన్నారు.



# నకిలీ విత్తనాలపై రైతులకు అవగాహన

**టేకులపల్లి, మే 31, ప్రజాజ్యోతి:**



ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యం లో మండలంలో వ్యవసాయ అధికా రులు నకిలీ విత్తనాలపై అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ మేరకు శుక్రవారం టేకులపల్లి మండలం బోడు గ్రామాలలో నకిలీ విత్తనాలపై రైతులకు, ఇల్లందు ఏడిఏ వాసవి రాణి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎడిఏ మాట్లాడుతూ రైతుల నకిలీ విత్తనాలు కొని మోసపో వద్దని సూచించారు. వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన అధికృత డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. బిజీ–3 పేరుతో చలామణి అవుతున్న హెచ్ టి పత్తి విత్తనాలకు జిఈఏసి అనుమతి లేనందున ఈ రకం విత్తనాలు కొన డం అమ్మడం సాగు చేయడం నేరమ న్నారు. నిర్ణీత ఫార్మేట్ లో ఉన్న బిల్లు దుకాణదారిని అడ్రస్ పేరు సీడు లైసెన్సు, జీఎస్టీ నంబరు మొదల గునవి ఉన్న రసీదు మాత్రమే అంగీక రించాలన్నారు. కొనుగోలు చేసిన దుకాణం నుంచి రసీదును తప్పని సరిగా తీసుకోవాలని సూచించారు. రసీదుపై విత్తనం కంపెనీ పేరు, విత్తనం రకం పేరు, లాట్ నెంబర్, గడువు తేదీ, డీలర్స్ సంతకం తప్పనిసరిగా ఉండేలా చూసుకోవా లని, లూజుగా ఉన్న సంచులు, పగిలిన ప్యాకెట్లు డబ్బాల్లో ఉన్న విత్తనాలను, గడవూ దాటిన విత్తనాల ను ఎట్టి పరిస్థితుల కొనుగోలు చేసి మోసపోవద్దని రైతులకు అవగాహన కల్పించారు. సొసైటీలో జీలుగు, జనుము విత్తనాలను అన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో అన్నపూర్ణ, ఏఈఓ రమేష్, రైతులు పాల్గొన్నారు.